క్లుప్తంగా

మండెం లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో లక్ష్మీ నరసింహస్వామి

చిన్నమండెం : మండల పరిధిలోని జల్లావాండ్లపల్లె గ్రామం మాండవ్య నది ఒడ్డున వెలసి ఉన్న శ్రీ మండెం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. శనివారం కావడంతో స్వామి వారి మూలవిరాట్‌మూర్తులను పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. పలు ప్రాంతాల భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



ఏపీ మోడల్ స్కూల్‌లో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి: ప్రతి విద్యార్థి తమ ఇంటివద్ద, పాఠశాలలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంకల్ప సప్తాహ్ కార్యక్రమం శనివారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సమాజ సేవలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, ఫీల్డ్ ఆఫీసర్ చంద్రమౌళి, వైఎస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహం పరిశీలన



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఏఎస్‌డబ్ల్యూఓ

పుల్లంపేట: పుల్లంపేటలోని బాలికల వసతి గృహాన్ని శనివారం అన్నమయ్య జిల్లా ఏఎస్‌డబ్ల్యూఓ శ్రీనివాసమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజనం, పలు రికార్డులను పరిశీలించి విద్యార్థులకు భోజనాన్ని మెనూ ప్రకారం వడ్డించాలని హాస్టల్ వార్డన్‌కు సూచించారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు.

సచివాలయంలో నగదు రహిత లావాదేవీలు



నగదు రహిత లావాదేవీలను ప్రారంభిస్తున్న దృశ్యం

నందలూరు (రాజంపేట) : మండలంలోని నల్లతిమ్మయ్యగారిపల్లి గ్రామ సచివాలయంలో నగదు రహిత లావాదేవీలను జిల్లా రైతు సంఘం నాయకుడు గీతాల నరసింహారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రజలు పంచాయతీలో చెల్లించాల్సిన పన్నులు, నగదు లావాదేవీలు ఇక మీదట ఆన్‌లైన్‌లో చెల్లించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భ్రమరాంబిక, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.25 వేలు అందజేత



మృతుని భార్యకు నగదు అందజేస్తున్న కమిషనర్ జనార్దన్‌రెడ్డి

రాజంపేట టౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య మేస్త్రీగా పనిచేస్తున్న రవికుమార్ (53) అనారోగ్యంతో ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డికి విషయం తెలియగానే ప్రభుత్వ నిబంధనల మేరకు అంత్యక్రియల కోసం రూ.25 వేలను మృతుని కుటుంబానికి అందజేసే ఏర్పాటు చేశారు. కమిషనర్ జనార్దన్‌రెడ్డి ఈమేరకు మృతుని భార్య తిరుపతమ్మకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శేషపాణి, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

రాయచోటి అర్బన్ : ప్రజల ఆరోగ్య సంరక్షణే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కొత్తపేట రామాపురం పట్టణ ఆరోగ్యకేంద్రంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయా జ్ బాషా, మార్కెట్‌కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లుతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే గొప్ప ఆశయంతో సీఎం వైఎస్ జగన్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేస్తోందన్నారు. అన్ని గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలోని వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఆయా గృహాలలోని వ్యక్తులను మెడికల్ క్యాంపునకు తీసుకువచ్చి వైద్యసేవలను అందిస్తున్నారన్నారు.

ఆరోగ్యశ్రీతో లక్షలాది మందికి పునర్జన్మ

దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ మానసపుత్రిక అయిన ఆరోగ్యశ్రీతో లక్షలాదిమంది పునర్జన్మ పొందారన్నారు. సీఎం వైఎస్ జగన్ తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూనే ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పటిష్టం చేశారన్నారు. కార్యక్రమంలో వైద్యులు నాగిరెడ్డి, విష్ణు, జ్యోతి, వసీం అక్రమ్, కౌన్సిలర్లు నాగాంజలి, జయన్ననాయక్, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు పోలు సుబ్బారెడ్డి, పల్లపు రమేష్, పల్లా రమేష్, దిన్నెపాడు రవిరాజు, భాస్కర్, వై.బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ ఆర్‌ఐ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం గురించి ఆలోచించే ఒకేఒక్క సీఎం వైఎస్ జగన్

ఒంటిమిట్ట : ప్రజారోగ్యం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒకే ఒక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని సాలాబాద్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య



వైద్యశిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

సురక్ష కార్యక్రమంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, ఒంటిమిట్ట మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గజ్జల శ్రీనివాసులరెడ్డి, ఒంటిమిట్ట మండల జేసీఎస్ కన్వీనర్ రఘురాంరెడ్డి, ఎంపీటీసీలు అక్కి లక్ష్మీదేవి, ముమ్మడి నారాయణరెడ్డి, సర్పంచులు సొంతం సుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ హిమశ్వేత, ఈఓపీఆర్‌డీ రంగయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

సిద్దవటం : గ్రామీణ ప్రాంతాల ప్రజలు వ్యాధుల బారిన పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. సిద్దవటం మండలం మాచుపల్లె గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాజరై మందులను, వైద్యులు ప్రజలకు చేస్తున్న వైద్య పరీక్షలతో పాటు ఐసీడీఎస్ వారు ఏర్పాటు చేసిన పోషకాహార పదార్థాలను కూడా పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల బాగోగులను గురించి ఆలోచించే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే అన్నారు. వలంటరీ వ్యవస్థ, ఆరోగ్య వ్యవస్థల ద్వారా ఇంటింటా సర్వేలు చేయించి అనారోగ్యంగా ఉన్న వ్యక్తులను పరీక్షించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉపాసి శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, యూత్ కన్వీనర్ కృష్ణచైతన్య, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీష్ కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ ప్రతినిధి మల్లు భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు ఏకుల రాజేశ్వరిరెడ్డి, జవహర్‌బాషా, పార్టీ ప్రధాన కార్యదర్శులు వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, కె.వి. సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఆసుపత్రి డైరెక్టర్ మల్లు వెంకటసుబ్బారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ద్వారా కార్పొరేట్ వైద్యం

ఓబులవారిపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తామని తహసీల్దార్ పుల్లారెడ్డి పేర్కొన్నారు. శనివారం కొర్లకుంట పంచాయతీలో జగనన్న ఆరోగ్య



ఒంటిమిట్ట:వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వత్తలూరు రోహిణీ కుమార్ రెడ్డి, ఎంపీడీఓ విజయారావు, రవి, వైద్య సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యాలకు రక్ష

చిన్నమండెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యాలకు రక్షగా ఉంటుందని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నర్సుపల్లె గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వైద్యులు ప్రజలకు పలు రకాల పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ అప్పలోవు, ఎంపీడీఓ దివ్య, డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ దామోదర్, ఎంపీటీసీ రమేష్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ అంజనప్ప, డాక్టర్లు సునీతరెడ్డి, రియాజ్, సురేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పైసా ఖర్చులేకుండా ఆరోగ్యం

సంబేపల్లి : ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని పైసా ఖర్చులేకుండా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా వైద్య సేవలు అందిస్తోందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చిదంబరంరెడ్డిలు పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామాలలో జరిగే సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహులు, జేసీఎస్ మండల కన్వీనర్ వడ్డి వెంకటరమణారెడ్డి, వైద్యులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

గాలివీడు : గ్రామీణ ప్రాంతాల ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీలు మిట్టపల్లె యదుభూషణరెడ్డి, గాలి శ్రీనివాసులు కోరారు. మండలంలో జరిగిన వైద్య శిబిరంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నవాజ్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆంజనేయరెడ్డి, ధర్మారెడ్డి, ఎంపీడీఓ శేఖర్ నాయక్, మాజీ సర్పంచ్ పాపా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



ఓబులవారిపల్లె: మాట్లాడుతున్న తహసీల్దార్ పుల్లారెడ్డి



చిన్నమండెం:చిన్నర్సుపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



సంబేపల్లి:మాట్లాడుతున్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

సమష్టి కృషితో దేవరరాయి నల్లగంగమ్మ దసరా ఉత్సవాలు

సంబేపల్లి : సమష్టి కృషితో సంబేపల్లి శ్రీ దేవరరాయి నల్లగంగమ్మతల్లి దసరా ఉత్సవాలను జయప్రదం చేద్దామని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణానికి చెందిన షిర్డీ సాయి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల డైరెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, వైపీ నాగిరెడ్డి విద్యాసంస్థల అధినేత జయప్రకాష్ రెడ్డిల సహకారంతో ముద్రించిన పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ దేవరరాయి నల్లగంగమ్మతల్లి ఆలయంలో ఈనెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో దశరా ఉత్సవాలను నిర్వహించనుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఆలయ నిర్మాణకర్త మునగా మురళీస్వామి,



ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తదితరులు

మండల నాయకులు వీవీ ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర, ఎంపీటీసీ శ్రీధర్ రెడ్డి, చింతల జనార్దన్ రెడ్డి, ఆర్‌ఎంపీ వీరశంకర్, డీలర్ సుధీర్ రాజు, చిన్నమండెం కూటాల నారాయణప్ప, యూత్ లీడర్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే సమాజంలో గుర్తింపు

సంబేపల్లి : విద్యార్థులకు అందించే ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం ప్రాంతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తిప్పాయపల్లి శంకరయ్యకు పౌర సన్మానసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో సాంఘికశాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శంకరయ్యను అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి ప్రాంతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇచ్చి గౌరవించడం తమకెంతో గర్వంగా ఉందన్నారు. వృత్తినే దైవంగా భావిస్తూ



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శంకరయ్యను సన్మానిస్తున్న దృశ్యం

అనునిత్యం పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న శంకరయ్య సేవలు పలువురికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బుజ్జిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచి నైతిక విలువలు అలవరచుకోవాలి

రాయచోటిటౌన్ : విద్యార్థి దశ నుంచి నైతిక విలువలను అలవరచుకోవాలని మానవత చైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి సూచించారు. శనివారం మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవత సంస్థ అధ్యక్షుడు చింతం వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో నైతిక విలువలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, నైతిక విలువలు నేర్పాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ వాడటం వలన ఏకాగ్రతను కోల్పోయి చివరికి తమ జ్ఞాపక శక్తిని కోల్పోతున్నారన్నారు. విద్యార్థులకు టెక్నాలజీ అవసరమే కానీ దీనిని దుర్వినియోగ పరచడం వలన తమ పురోగతికి తీవ్ర ఆటంకంగా మారుతోందన్నారు. అనంతరం విద్యార్థులకు నైతిక విలువలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన శివకుమార్, చందన, సుష్మ



విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న మానవత సంస్థ సభ్యులు

తాజ్‌లకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలోమానత సభ్యులు బ్రహ్మానందరెడ్డి, గుండ్లపల్లె వెంకటేష్, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకుమార్ రెడ్డి, ఆంజనేయులు, ఇలియాస్ బాషా, వేణుగోపాల్ రాజు, పీడీ జగదీశ్వరయ్య, మనోహర్ రెడ్డి, జానకి, కె. రమాదేవి, వి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

వాల్మీకిపురం: స్థానిక శ్రీ పట్టాభిరామాలయంలో శనివారం శ్రీరాముడి జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి సేవా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం స్వామి వారికి అర్చన, అభిషేకం, తోమాలసేవ తదితర కార్యక్రమాల అనంతరం విశేష అలంకరణలో ముస్తాబైన ఉత్సవ మూర్తులను మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలోని ఆస్థాన మండపంలో సంప్రదాయ బద్ధంగా తీసుకెళ్లి ఆశీనులను చేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. చివరగా హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలతో కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఏడీ సమగ్ర విచారణ

పెద్దతిప్పసముద్రం: మండల కేంద్రంలో ప్రతాప్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థకు గ్రూపు లీడర్లు 300 మంది మహిళా సభ్యుల నుంచి వసూలు చేసి బ్యాంకుకు జమ చేసిన రూ.1.80 లక్షల సొమ్మును తిరిగి బాధిత మహిళలకు చెందేలా చొరవ చూపాలని చంద్రకళ, నాగలక్ష్మి జిల్లా కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. ఇందులో భాగంగా మండల కేంద్రానికి చెందిన పలువురు మహిళలు ఇచ్చిన అర్జీని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఏడీ దీక్షాకుమారికి సిఫారసు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఆమెతో పాటు ఏవో ప్రేమలత, టెక్నికల్ ఏవో ఝాన్సిలక్ష్మిలు పీటీఎంకు చేరుకుని విచారణ చేపట్టారు.

9 నుంచి మార్కుల మెమో పంపిణీ

కడప ఎడ్యుకేషన్: కడప ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు సంబంధించి మార్చి 2023 రెగ్యులర్ విద్యార్థులకు, మే 2023 సప్లమెంటరీ విద్యార్థులకు ఒరిజినల్ మార్కుల మెమోను 9వ తేదీ నుంచి పంపిణీ చేస్తామని ఆ కళాశాల ప్రిన్సిపాల్ నూర్జహాన్ తెలిపారు. కళాశాలలో విద్యనభ్యసించిన రెగ్యులర్, సప్లమెంటరీ పరీక్షలు రాసిన విద్యార్థులంతా సోమ వారం కళాశాలకు వచ్చి మార్కుల మెమోను తీసుకుపోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

జాబ్‌మేళా

వైవీయూ : కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం జాబ్‌మేళా నిర్వహించారు. కళాశాల జేకేసీ ఆధ్వర్యంలో సింక్రేస్ కన్సల్టింగ్ లిమిటెడ్ సంస్థ సహకారంతో ప్రాసెస్ అసోసియేట్ ఉద్యోగాలకు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు 70 మంది విద్యార్థులు హాజరుకాగా వారి నైపుణ్యం, అర్హతను పరిగణలోకి తీసుకుని 8 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. సలీంబాషా తెలిపారు. కార్యక్రమంలో జేకేసీ కో ఆర్డినేటర్ సుజాత, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి గురైన వ్యక్తిని ఆదుకోండి

ఓబులవారిపల్లె : మండల పరిధిలోని చిన్నఓరంపాడు ఎస్టీ కాలనీలో రెండునెలల క్రితం వన్యప్రాణులకోసం తీసిన విద్యుత్ తీగలు తగిలి తుపాకుల మణి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. నిరుపేద అయిన మణి ప్రమాదంలో తన కుడిచేయి, కాలివేళ్లు తెగిపోయి ఒంటిపై గాయాలతో ఇబ్బందులు పడుతున్నాడు. మణి కుటుంబాన్ని ఆదుకోవాలని శనివారం సీపీఎం వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎం. జయరామయ్య దాతలను కోరారు. ఈ సందర్భంగా వివిధ స్వచ్ఛంద సంస్థల వారు మణికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మహాజన రాష్ట్ర సమితి యువజన అధ్యక్షుడు



మణి కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

లేబాకు మస్తానయ్య, రామయ్య, రైతుసంఘం జిల్లా నాయకుడు హరిప్రసాద్, మహాజన రాష్ట్రసమితి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ,బెంగళూరుకు దసరా ప్రత్యేక బస్సులు

రాజంపేట : ఈనెల 18 నుంచి విజయవాడ నుంచి రాజంపేటకు దసరా పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సును నడపనున్నట్లు రాజంపేట డిపో మేనేజర్ గుండాల రమణయ్య తెలిపారు. బెంగళూరులో 20వ తేదిన రెండు బస్సులు, 21న రెండు బస్సులు బయలుదేరుతాయన్నారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాధారణ చార్జీలతో దసరా ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. ఆల్ట్రా డీలక్స్‌లను వేస్తున్నామన్నారు. బెంగళూరుకు ప్రతిరోజు రాజంపేట నుంచి ఉదయం, రాత్రి, అదే విధంగా విజయవాడకు రాత్రి ఒక బస్సును నడిపిస్తున్నామన్నారు. ప్రతి పౌర్ణమికి అరుణాచలానికి గిరిప్రదక్షిణకు ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నామన్నారు. డిపోలో హెవీ డ్రైవింగ్‌లో శిక్షణ ఇస్తామన్నారు. ఇప్పటి వరకు 13 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. అసిస్టెంట్ మేనేజర్ డీకే మూర్తి (పర్సనల్), జూనియర్ అసిస్టెంట్ మోడపోతుల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజంపేట డిపో మేనేజర్ గుండాల రమణయ్య

క్యాన్సర్ ఔషధాల పరిశోధనలను ప్రోత్సహించాలి

రాజంపేట : ప్రస్తుతం సమాజంలో క్యాన్సర్ రోగులు అధికమవుతున్నారని, వారిని కాపాడుకోవాలంటే ఔషధాలను కనుగొనే పరిశోధనలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఏఐటీఎస్ అధినేత చొప్పా గంగిరెడ్డి తెలిపారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏఐటీఎస్ అధినేత చొప్పాగంగిరెడ్డి

శనివారం అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. క్యాన్సర్ వస్తే ఇక మరణమే అన్నట్లుగా సమాజంలో భయాందోళనలు కొనసాగుతున్నాయన్నారు. ఔషధాల తయారీ వేగవంతం కావాలన్నారు. ఎన్‌ఐపీఈఆర్ ప్రొఫెసర్ డాక్టర్ శంకరయ్య మాట్లాడుతూ జన్యుమార్పు చేసే ఔషధాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ నేటి సమాజంలో ఫార్మసీ పాత్ర కీలకంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఐటీఎస్ వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి. డాక్టర్ ద్వారకనాథరెడ్డి, ప్రొఫెసర్ విశ్వనాథ్, పి.అనితా కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అటవీ సంపదను కాపాడుదాం

సిద్దవటం రేంజర్ కళావతి

సిద్దవటం: అటవీ సంపదను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిద్దవటం రేంజర్ బి. కళావతి తెలిపారు. సిద్దవటంలో సప్తగిరి పర్యావరణ పరిరక్షణ సంఘం, అటవీశాఖ వారి ఆధ్వర్యంలో వన్యప్రాణుల



వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న రేంజర్ కళావతి

మాసోత్సవాల సందర్భంగా శనివార ం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రేంజర్ మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణకు అటవీ ప్రాంతాన్ని పచ్చదనంతో ఉంచాలన్నారు.

ఈ సందరర్భంగా సిద్దవటంలోని శ్రీ నలంద హైస్కూల్‌లో వన్యప్రాణుల సంరక్షణ ప్రయోజనాలు- మానవుని పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిని పూజిత, రెండవ బహుమతిని కావ్య, మూడవ బహుమతిని మేఘన గెలుచుకోగా వారికి రేంజర్ కళావతి, సప్తగిరి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ వెంకటసుబ్బయ్యలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారి రాజశేఖర్‌రెడ్డి, పెంచల్‌రెడ్డి, హైమావతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, నలంద హైస్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.